# ఘాతల

బాబా కిటికీలో కూర్చుని బయటకు చూస్తున్నాడు.
దక్షిణం వైపు నుంచి ఒక చిన్న నల్లని మేఘం వేగంగా వస్తోంది.
శివుడి గుడిలో ఉన్న గబ్బిలాలు స్తంభాల మధ్య నుంచి నేర్పుగా తప్పుకుంటూ ప్రదక్షిణాలు చేస్తున్నాయి.

**సారాయి కొట్టు ఊరు చివర ఉంది.**
**అది కూడా సగం మాత్రమే తెరిచి ఉంది.**

నిద్రరాని జనం కొందరు సినిమా ధియేటర్లలో "హార్రర్" సినిమాల్లో నిమగ్నమై ఉన్నారు. మరి కొందరు నిర్భాగ్యులు నక్షత్రాలు లెక్క పెడుతున్నారు.

చంద్రుడు లేని ఆకాశంలో నక్షత్రాలు విరివిగా మెరుస్తున్నాయి. అప్పు దొచ్చింది యీ మేఘం. కారు నల్లని మేఘం!

ఎవరో వస్తారు. ఎవరో వెడతారు. ఎవరికీ చెప్పకుండా వెళ్లి మళ్లీ ఎప్పుడొస్తారు? ప్రకృతి క్షణ క్షణానికీ మారుతుంది. నక్షత్రాల కాంతి కూడా భరించలేని వారెవరి కోసమో అన్నట్లు దట్టమైన మేఘం అలము కొంది. గాలి కూడా స్థంభించి పోయింది! ఆ మేఘానికి మరిన్ని మేఘాలు తోడైనాయి.... అప్పుడు మొదలైంది...

ఒకటి...

రెండు...

మూడు... అట్లా మొదలై వరుసగా పెద్ద పెద్ద చినుకులుగా వర్షం పడడం ప్రారంభించింది.

మేలుకొన్న పెద్ద మేఘం మరో మేఘంతో ఢీకొని భయంకరంగా గర్జించింది.

కిటికీ లోంచి చల్లగాలి లోపలకు దూసుకు వస్తోంది. చలి! చలి మొదలైంది. కిటికీ రెక్కలు అదిమి వేస్తూ బయటకు చూసాడు బాబా.

కిటికీ గోడకి అనుకుని పొడుగు అరుగుంది. అరుగుమీద ఉన్న చూరుక్రింద నిలబడ్డదామె. వర్షంలోకి చూస్తోంది, ఓ తెల్ల చీర కట్టుకున్న అమ్మాయి ఆ వాన వేపే చూస్తున్నది. నిల్చుని వున్నది.

"ఎవరూ?" అనడిగాడు అనుమానంగా చూస్తూ.

ఆమె ఉలికి పడి వెనక్కు తిరిగింది. కిటికీ లోంచి ఆమె మొహం యిప్పుడు స్పష్టంగా కనబడుతోంది!

"వర్షం... తడిసి పోతానని– వెలవగానే వెళ్ళి పోతాను." అంది.

అదేక్షణంలో ఎక్కడో పిడుగు పడింది. అంతకన్న ముందుగా మెరిసిన మెరుపులో ఆమె ముఖం పరిశీలనగా చూసాడు.

చాల చిన్న పిల్ల. పదహారు పదిహేడేళ్ళ కన్నా ఎక్కువ వయసుండదు.

ముఖం లేతగా అమాయకంగా ఉంది.

అతనికి జాలేసింది. నిజంగా ఆ క్షణంలో అతనికి జాలే వేసింది.

వెళ్ళి తలుపు తీసి "లోపలకు రా. చలిలో ఎందుకు నిలబడతావు." అని ఆహ్వానించాడు.

ఆ అమ్మాయి ఒక్క క్షణం తటపటాయించి, ఎడమ కాలు ముందుపెట్టి లోపలకు వచ్చింది.



అప్పుడు చూసాడు, ఆమె చేతిలో ఉన్న ఎర్ర రంగు ట్రంకు పెట్టెని. బాగా పాతదిలా ఉంది. ఈ కాలంలో ఆ మాదిరి ట్రంకు పెట్టెలు ఎవరోగాని ఉపయోగించడం లేదు.

అతడింకో విషయం గమనించాడు. ఆమె ముఖం తెల్లగా పాలిపోయినట్టుంది. అతను తలుపు మూసి వచ్చి ఆమెను కూర్చోమన్నాడు. ఆమె చీర చెరగు తలమీదకు సర్దుకుంటూ కుర్చీమీద కూర్చుని పెట్టె ప్రక్కనే పెట్టుకుంది.

"నీ పేరేమిటి?" తను మరో కుర్చీ లాక్కుని కూర్చుంటూ అడిగాడు.

"విశూచి."

అతనికి అర్థం కాలేదు. అందుకనే "ఏమిటీ" అని రెట్టించాడు.

-యర్రమిల్లి జే. శేఖరం



...etanam, Acc. No. ... Vetapalem.

ఆ అమ్మాయి గొంతు పెంచి చెప్పింది.

"ఎవరమ్మాయివి?" అనడిగాడు.

"పుల్లావు పాపారావు– మా నాన్నగారు."

ఆ ఊళ్ళో అతను ముప్పై సంవత్సరాలుగా ఉంటున్నాడు. ఆ పేరు గల వాళ్ళెవరూ అతనికి తెలియదు. బహుశః ఈ ఊరయి ఉండదు అనుకున్నాడు.

"ఏ ఊరు?"

"ఈ ఊరే!"

"మీ నాన్న గారి పేరు నేనెప్పుడూ వినలేదే. ఇల్లెక్కడ?"

"ఇదే స్థలంలో ఉండేది. ఆయన రెండో ప్రపంచ యుద్ధంలో మరణించారు. ఆ ఇల్లు ఇప్పుడు...." ఆమె గొంతు గాద్గదికమయింది.

అతనికి చటుక్కున ఒక అనుమానం వచ్చింది. ఈ అమ్మాయి ఏదీ నిజం చెప్పడం లేదు. రూపం చూస్తే పద్దెనిమిది ఏళ్ళ వయసులా ఉంది. మనిషి చూస్తే పిటపిట లాడి పోతోంది. నలభై అయిదు సంవత్సరాల క్రితం చనిపోయిన, పుల్లావు పాపారావుకి పదహారేళ్ళ కూతురేమిటి! ఏదో ఉంది కథ!! అనుకున్నాడు.

అతని చూపు ఆమెని తీక్షణంగా నఖశిఖ పర్యంతం గుచ్చి గుచ్చి చూస్తోంది, ఆమె పయ్యెద మడతల్ని, నడుందగ్గర ముడతల్ని, బొడ్డు క్రిందకు కట్టిన చీర కుచ్చిళ్ళని కఠినంగా, నిర్లజ్జగా.

ఆమె ఇబ్బందిగా కదిలింది.

అతను ఆమె ఇబ్బంది నేమి గమనించకుండా అడిగాడు, "ఇంత అందమయిన పిల్లవి, అర్ధరాత్రి ఒంటరిగా ఎవడి కోసం బయలుదేరావు?"

"అప్పుడూ, ఇలాగే జరిగింది. మోజెస్ కరక్టుగా మిడ్‌నైట్ ఎక్స్‌ప్రెస్ టైమ్‌కి వస్తానన్నాడు. పన్నెండు దాకా రాలేదు. అలా రోజూ ఎదురు చూస్తూనే ఉన్నాను. ఒకరోజు మోజెస్ వచ్చాడు. అయితే, అతను రిక్త, రక్త హస్తాలతో తిరిగి వెళ్ళిపోయాడు. నేను మాత్రం ఇక్కడే ఎదురు చూస్తున్నాను."

"బావుంది కథ. బాగా అల్లావు. రెండు పూలు కూడా తీసుకురావలసింది చెవులో పెట్టుకుని వినేవాడిని" అన్నాడు.

అతనిలో హటాత్తుగా మార్పు వచ్చింది. విసురుగా లేచి ఆమెకి దగ్గరగా వచ్చాడు. ఆమె జబ్బ పట్టుకుని కుర్చీలోంచి పైకి లేపాడు.

ఆమె ముఖం మరింతగా పాలిపోయింది.

ఆమె ముఖంలో తెల్లదనం పెరుగుతున్న కొద్దీ అతనిలో కసి పెరిగింది.

ఆమెను బలంగా మీదకు లాక్కున్నాడు.

ఒక పెనుగాలి బలంగా కిటికీ తలుపులు తోసుకుని లోపలకు వచ్చింది.

ఒక క్రూరమైన నవ్వు ఆ గది గోడల మధ్య ప్రతిధ్వనించింది.

ఈ హటాత్ పరిణామానికి అతను హతాసుడయ్యాడు.

"ఎవరు నవ్వింది" అన్నాడు. అతని పట్టు సడలింది.

ఆమె అతని నుంచి సులభంగా విడిపించుకొని, విసురుగా అతన్ని వెనక్కు నెట్టింది.

అతను తూలి కుర్చీ కానుకుని నిలదొక్కుకున్నాడు.

"నా పేరు విశూచి తెలుసా నరాధమా?" ఆమె వికృతంగా నవ్వింది.

ఆమె పాలిపోయిన ముఖంలో కళ్ళు నిస్తేజంగా ఉన్నాయి. ఆమె కోరపళ్ళు అసహజంగా పొడుగ్గా కనబడు తున్నాయి.

పెద్ద చప్పుడుతో ఎన్నాళ్ళుగానో పెరుగుతున్న వేపచెట్టు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడింది.

మళ్ళీ గదంతా ప్రతిధ్వనిస్తూ బొంగురు గొంతొకటి వికటంగా నవ్వింది. "నాకు చాల దాహంగా ఉంది, విశూచీ".

అతనికి స్పృహ తప్పుతున్నట్లుగా అయింది.

## భూతం!

ఎక్కడ నుంచి ఆ బొంగురు గొంతుక వస్తోందో అంతు చిక్కడం లేదు.

ఏమో! దయ్యాలున్నాయేమో!

విశూచి నెమ్మదిగా అయినా స్పష్టంగా అంది "నాకూ దాహంగానే ఉంది. కాని సామాన్యుడి రక్తం నా దాహాన్ని తీర్చలేదు".

ఎవరితో మాట్లాడుతోందీ అమ్మాయి.

అతనికి, చలిగాలి శరీరానికి ఏమాత్రం చల్లదనం ఇవ్వడం లేదు. చెమటలు విపరీతంగా పడుతున్నాయి. ఎవరెవరో చెప్పిన దయ్యాల కథలు కళ్ళముందు సినిమా రీళ్ళలా తిరుగుతున్నాయి.

గదంతా తప్పట్లతో మ్రోగి పోతోంది. ఏదో ఆటవికత, పైశాచికత ఆ గదిలోకి ఉప్పెనలా వచ్చింది.

ఆమె రెండడుగులు అతని వైపు నడిచింది.

"వీరాంజనేయం. ప్రసన్నాంజనేయం...." అతనికి తరవాత గుర్తుకు రాలేదు. దవడలు లాక్కుపోయాయి. దండకం మధ్యలోనే ఆగిపోయింది.

ఆమె ముసుగు తొలగి చీర చెరగు గాలికి అలలు అలలుగా ఎగురుతోంది.

ఆమె పెదవులు నెమ్మదిగా విచ్చుకున్నాయి. "నీ రక్తం కావాలి బాబా! నాకు దాహంగా ఉంది. నీ రక్తం కావాలి. విశూచిని కామించిన వాడికింతకన్న గొప్ప అదృష్టం ఏముంటుంది చెప్పు. రా.... రా...."

అతను గట్టిగా అరిచాడు "నో.... వద్దు.... వ.... వద్దు"

అతన్ని పట్టించు కోకుండా ఆమె కళ్ళు అరమోడ్చి, కుడి చెయ్యి పైకెత్తి ఉచ్చస్వరంలో "ఓం. హ్రీం. క్రీం. మహాకాళీ, రక్తాక్షీ, రక్త వర్ణీ, రక్తాలయా, కాల రూపిణీ, కాలవర్ణి, త్రికాలయా, హ్రీం...." అంటోంది.

ఒక్కసారి వర్షం ఉధృతంగా పెరిగింది.

ఒక గుడ్లగూబ వికృతంగా అరిచింది.

శ్మశానంలో కాటికాపరి ఒక శవం కూడా రానందుకు తిట్టుకుంటున్నాడు.

ఉగ్రమూర్తి అయిన కలకత్తా కాళికి, విశూచి పిలుపు అందించాలన్నంత ఆతృతతో గాలి నూట నలభై కిలో మీటర్ల వేగంతో ఉత్తరదిశగా వీచింది.

గది తప్పెటల మ్రోతతోనూ, వికృతమైన శబ్దాలతోనూ ఆమె చదివే మంత్రాలతోనూ మ్రోగిపోతోంది.

బాబా శరీరం అతని స్వాధీనం తప్పింది. మనసులో కోరిక దేహంలో కామం ఎప్పుడో కరిగి


**ఉద్యోగ అవకాశములు!**
**ధరఖాస్తులు కోరబడుచున్నవి.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్స్‌గాను, టైలరింగ్ టీచర్స్‌గాను, మరియు గవర్నమెంట్ అన్నిసంస్థలలోను ఉద్యోగములు చేయుటకు **A.P.GOVT.** నిర్వహించుచున్న డ్రాయింగ్, టైలరింగ్. పరీక్షలకు శిక్షణ ఇవ్వబడుచున్నది. పరీక్షలు ఆంధ్రప్రదేశ్ **28** సెంటర్లలో నిర్వహించు చున్నారు.

**విద్యార్హతలు: 7th PASS TO DEGREE PASS OR FAIL**
1. డ్రాయింగ్:- శిక్షణ కాలము .....**45** రోజులు మాత్రమే.
2. టైలరింగ్:- శిక్షణ కాలము .....**45** రోజులు మాత్రమే.
జీతము: ఉత్తీర్ణులైనవారు నెలకు రూ.**1050/-** నుండి **1250/-** వరకు పొందవచ్చును. (స్త్రీ, పురుషులు అన్ని ట్రేడులకు అర్హులు)
3. రేడియో, టేప్ రికార్డ్, T.V. మెకానిజం:- శిక్షణకాలము **3** నెలలు మాత్రమే.
4. ఎలక్ట్రిషియన్-(ఉదా: ఫ్యాన్లు, మోటార్సు, ట్రాన్స్‌ఫారమ్స్ వైండింగ్ మరియు అన్ని రకముల ఎలక్ట్రికల్ పనులు నేర్పబడును) } శిక్షణ కాలము 45 రోజులు మాత్రమే

**ముఖ్యగమనిక:** శిక్షణ పూర్తి అయ్యేవరకు హాస్టలు వసతి ఉచితముగా ఇవ్వబడును. (స్త్రీ, పురుషులకు వేరు వేరుగా ఏర్పాటు కలదు.) భోజన వసతి కూడా కలదు. చేరదలచినవారు **10** రోజులలోపుగా ఈ క్రింది అడ్రసుకు రూ.8/- M.O. చేసి. ధరఖాస్తు ఫారము మరియు పూర్తి వివరములను పొందవచ్చును.

ANAND • RAMANA

CORRESPONDENT: Pn:34436
**ANNAPURNA TECHNICAL TRAINING CENTRE**
A.P. GOVT. REGD NO.36/87, KANKARAGUNTA GATE,
A.T. AGRAHARAM-GUNTUR-522004. (A.P)



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి
చర్మవ్యాధులు నుండి విముక్తులు కండి!



హస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి దాంపత్య సుఖం లేక పోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిస్ పొడలు, దురద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, సుఖసంబంధమైన వ్యాధులు, స్పెలా, మూలశంకలు, స్త్రీలకుసుమ వ్యాధులు, బ్లడ్‌ప్రషర్, పక్షవాతము, మేహపొడలు, సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు.

ప్రతినెల క్యాంపులు :-

**ప్రతినెల క్యాంపులు:**

రాజమండ్రి: 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మం వద్ద,
కాకినాడ : 2,17 తేదీలలో "వీనస్ A.C. లాడ్జి", కల్పనా టాకీస్ ఎదుట
భీమవరం: 3,18 తేదీలలో "షణ్ముఖ లాడ్జి"
ఒంగోలు: 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" A.C., బస్టాండ్ దగ్గర.
ఖమ్మం : 25 వ తేదీ "హోటల్ కిన్నెర" A.C., బస్‌స్టాండ్ దగ్గర.

Note: ప్రతి కేంద్రంలో ఉ.10-00 గం. నుండి రాత్రి 10-00 గం. వరకు. పై తేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు.

SHAH.

**డా॥ డి. మార్కండేయులు**
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 * ఫోన్స్: 2522 & 2540.

## మత్తుకు మరొక క్రీడాకారుడు చిత్తు!

క్రీడాకారులలో మత్తు పదార్థాల సేవనం యిటీవల బాగా పెరిగిపోయిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే. గత వారమే ఈవిధంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్న కొంతమంది క్రీడాకారులను గురించి తెలుసుకున్నాం.

అదే కోవలోకి చేరిపోయిన మన భారతీయ వెయిట్ లిఫ్టర్ ఒకరు క్రీడలనుంచి బహిష్కరింపబడి వెనక్కి పంపించబడిన విషయం వెలుగులోకి వచ్చింది.

ఆక్‌లాండ్‌లో జరి గిన కామన్వెల్తు క్రీడలలో 26 సంవత్సరాల భారతీయ వెయిట్ లిఫ్టర్ సుబ్రతా



కుమార్ పాల్ స్టెరాయిడ్ వాడినట్లు నిర్ధారణ జరిగి క్రీడల నుంచి బహిష్కరింపబడి తిరుగుముఖం పట్టి యింటికి చేరాడు. 67.5 కిలోల క్యాటగిరీలో రెండు వెండి పతకాలను, ఒక కాంశ్య పతకాన్ని సంపాదించినప్పటికీ స్టెరాయిడ్ పుణ్యమా అని వాటిని కోల్పోయాడు.

తూర్పు రైల్వే ఉద్యోగిగా పని చేస్తున్న పాల్ ఈవిధంగా క్రీడలనుంచి బహిష్కరింపబడిన భారతీయులలో రెండవవాడు. 1986 లో జరిగిన సియోల్ ఆసియా క్రీడల్లో భారతీయ వెయిట్ లిఫ్టర్ ఎ. ఎస్. నాయుడు మాదక ద్రవ్యాల పుణ్యమా అని యిదే విధంగా బహిష్కరింపబడినారు.

ఈవిధంగా మత్తు పదార్థాలకు అలవాటు పడి చిత్తవుతున్న క్రీడాకారుల విషయంలో మనదేశం అత్యంత జాగరూకత వహించవలసిన సమయమిదని క్రీడారంగ పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.

పోయాయి.

భయం కామాన్ని హరించింది.

పదహారేళ్ళ అమ్మాయి నూటిరవై సంవత్సరాల వృద్ధురాలిలా కనిపిస్తోంది. ఆమె శరీరంలో ఎగసి పడే ఎడద, పలుచని ఉదరం, నడుం దగ్గర మడత ఇవేమీ అతన్నిప్పుడు కవ్వించడం లేదు.

ఆమె అరమోడ్చిన కళ్ళలోని ఎర్రదనం, ఆమె ఉచ్చరించే మంత్రాలకనుగుణంగా కదిలే పలుచని ఎర్రని పెదవులు ఇవే అతను చూస్తున్నవి. అతని శరీరంలో రక్తం ఎవరో తోడేస్తున్న భావన.

మనసు స్థైర్యం కోల్పోయింది. మెదడు మొద్దుబారిపోయింది. శరీరం స్వాధీనం తప్పింది.

అతను నేలమీదకు జారిపోయాడు. నెమ్మదిగానే అయినా నిశ్చయంగా స్పృహ తప్పింది!....

ఆమె అతను స్పృహ తప్పి పోయాడని నిశ్చయించుకున్న తరువాత వెళ్ళి కుర్చీలో కూర్చుని, ట్రంకు పెట్టి మీద చేతో తట్టింది!

అంతే! గదిలో మోతలు లేవు. నిశ్శబ్దం ఆవరించింది.

తప్పెటల మోతలు, వికటమైన నవ్వులు అన్నీ ఆగిపోయి నిశ్శబ్దం! అవతల గాలి తగ్గింది వానమాత్రం కురుస్తోంది. ఆమె వెళ్ళి తలుపుతీసి బయట వర్షంలోకి చూస్తూ నిలుచుంది.

ఓ వర్షపు చినుకా, భూమి మీద పడాలని ఎందుకే నీకింత ఆత్రత? నీ స్వచ్ఛతా పోతుంది. నేలంతా - బురద మయమూ అవుతుంది.

వాన నీళ్ళు కాలవలా ప్రవహిస్తున్నాయి.

ఒక నీటి తుంపర ఆమె ముఖం మీద పడింది.

'అమ్మాయీ, నేల బురద చెయ్యడానికి కాదు నేను ఉరికేది. ఎదురు చూసే విత్తు మొలక లెత్తాలని' అన్నట్టు చినుకులు పడుతూనే ఉన్నాయి.

ప్యాంటు పైకెత్తి పట్టుకుని, ఒక మనిషి గొడుగు తీసుకుని వెడుతున్నాడు.

"మోజెస్! మోజెస్!" ఆత్రంగా పిలిచింది.

అతను తలతిప్పి ఆమె వంక చూసాడు. "అరె! నువ్వేనా? ఇక్కడేం చేస్తున్నావు?" అన్నాడు.

"చాల కాలంగా నీ కోసం ఎదురు చూస్తున్నాను!"

"తెలుగు తప్పులు తడకలు మాట్లాడకు. చాల కాలం నుంచి ఎదురు చూడ్డం ఏమిటి, చాల సేపటి నుంచి అను" అంటూ అతను గొడుగు మడిచి చూరు లోపలకు వచ్చాడు. లోపలికి రా అంటూ దారితీసిందామె.

లోపల బాబా నేలమీద వెల్లకిలా యింకా అలాగే పడి ఉన్నాడు.

"ఎవరతను? ఇక్కడ యిలా పడ్డాడు చచ్చాడా?"

"బయట బోర్డు చూడలేదుకదూ నువ్వు.... అవునులే చీకటి. ఇతని పేరు బాబా".

మళ్ళీ హోరు... అవతల ఫెటిల్లుమని అకాశం బ్రద్దలైనశబ్దం.పిడుగు జారి ఒక తాటి చెట్టుని నిలువునా కూల్చేసింది.

"ఎందుకు యిలా మూర్ఛ పోయినట్టు?"

"ఓం! హ్రీం! కరాళ కాలగాత్రి, మృదంగ తాళ కౌళిక కాళిక... హ్రీం" అంటు నవ్వింది.

మోజెస్ ఆమె వంక నిస్పృహగా చూసాడు, "మళ్ళీ ఆ పాడు డ్రామా వేస్తున్నారన్న మాట".

అంటూ గ్లాసుతో నీళ్ళు తెచ్చి బాబా ముఖం మీద చల్లాడు.

"బాబా! బాబా! లేవయ్యా నాయనా"

బాబా కళ్ళు తెరచి భయం భయంగా చూసి మళ్ళీ కేకేసి పడిపోయాడు.

"నాపేరు మోజెస్ బాబా! లేవయ్యా...."

బాబా కళ్ళు తెరిచి కెవ్వున అరిచి "దెయ్యం, దెయ్యం" అంటూ పడిపోయాడు.

ఆ పద్దెనిమిది ఏండ్ల అమ్మాయి,ట్రంకు పెట్టికి తుప్పపట్టి పడ్డ కన్నంలోంచి టేప్ రికార్డర్ ఆన్ చేసింది. అందులోంచి, వికృతమైన నవ్వులు, తప్పెట మ్రోతలు గది నిండేట్టు పూర్తి వాల్యూమ్‌తో వెలువడుతున్నాయి. కేసెట్ నెమ్మదిగా తిరుగుతోంది!

"ఇది 'రేఫ' నాటకంలో ఒక సన్నివేశానికి నేపథ్య సంగీతం". ఔనా?" అన్నాడు మోజెస్.

"అంటే నువ్వు అతన్ని ఫూల్‌ని చేసావన్నమాట" అన్నాడు కోపంగా.

ఆమె చటుక్కున గంభీరంగా మారి పోయింది. "లేదు మోజెస్! నాకా అవసరం లేదు. హింసోన్మత్త, కుటిల కామ పీడితుల నుంచి, నన్ను నేను రక్షించుకోవడమే నాకు అత్యవసరం. అందుకే యిది ఈ బాబాకిది తగిన శాస్తి వెడదామా మోజెస్"

ఇద్దరూ కదిలారు బయటికి. వర్షం పడుతూనే ఉంది. మెరుపులు మెరుస్తూనే ఉన్నాయి. కాలం కరుగుతూనే ఉంది – బాబాకి తెల్లారే దాకా స్పృహరాలేదు.

ఆ తర్వాత బాబా మాత్రం చాలకాలం తను చూసిన ఆదెయ్యం గురించి అందరికీ భయం గొలిపేలాగ కథలు చెపుతూనే ఉండేవాడు!

[illegible] శాంతించుగాక.

Acc. No.